తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

పేజీలు : 08 | సోమవారం 03 నవంబర్ 2025



# జీడిగడ్డ తండా జిపి ట్రాలీ ఆటో ఎక్కడ?

**గత కొద్ది రోజులుగా ట్రాలి ఆటో జాడే లేకుండా పోయింది**

**అసలు ట్రాలీ ఆటో ఉందా.. లేదా...? మూలన పడవేశారా..?**

**గ్రామంలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి):** గ్రామంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రాలీ ఆటో గత కొద్ది రోజులుగా కనిపించడం లేదు. మండలంలోని జీడిగడ్డ తండాలో 2020వ సంవత్సరం ఫిబ్రవరి నెలలో రూ.2 లక్షల 71 వేలు వెచ్చించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారు. ఈ ట్రాలీ ఆటో ద్వారా మల్టీపర్పస్ వర్కర్ తులసి దాస్ గ్రామంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలోని వ్యర్థాలను, ఇళ్లలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉంది. కొనుగోలు చేసిన రెండు సంవత్సరాల పాటు ట్రాలీ ఆటోలో గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలో పేరుకుపోయిన వ్యర్థాలను, ఇంటింటికి తిరిగి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తూ డంపింగ్ యార్డ్ కు తరలించారు. కానీ గత కొద్ది రోజులుగా ట్రాలీ ఆటో గ్రామంలో కనిపించడం లేదని చెత్తాచెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలోని వ్యర్థాలను, ఇళ్లలో పేరుకుపోయిన చెత్తను సేకరించి తరలించే వారే కరువయ్యారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ట్రాలీ ఆటో ఉందా... లేదా... మరమ్మతులకు గురైతే కనిపించకుండా మూలన పడవేశారా.. అనేది కూడా అర్థం కావడం లేదని గత కొద్దిరోజులుగా ట్రాలీ ఆటో గ్రామంలో ఎక్కడ కూడా కనిపించడం లేదని బాహటంగా ఆరోపిస్తున్నారు.అంతేకాక సైడ్ డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలు, మట్టితో





కూరుకు పోయాయని వాటిని శుభ్రం చేసే నాధుడే లేకుండా పోయాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నగ్మా నాజ్మిన్ కు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తుందని అంతేకాక విధులకు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ ఉన్నత అధికారులు స్పందించి గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాలీ ఆటో జాడను కనుక్కొని గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, సైడ్ డ్రైనేజీలలోని వ్యర్థాలను, ఇళ్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పూనెం శ్రీనివాస్ ఆదివాసీ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్**

**ఏటూరునాగారం, నవంబర్ 02(జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా లంబాడీలను షెడ్యూల్డ్ తెగ హోదా కల్పించడం వల్ల అసలైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుంది. అందుకే లంబాడీలను షెడ్యూల్డ్ తెగ హోదా నుండి తొలగించాలని ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రేపు అనగా 03 నవంబర్ 2025 రోజున ఐటీడీఏ కార్యాలయం, ఏటూరు నాగారం ముట్టడిని విజయవంతం కొరకు ఆదివాసి ప్రజలు, రైతులు, యువతి యువకులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు మేధావులకు పాల్గొనాలని పిలుపునిచ్చారు. 1976 సంవత్సరానికి పూర్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లంబాడీలు బిసి కులాలలో ఉన్నారు. లంబాడీలను కల్పకముందు షెడ్యూల్డ్ తెగ రిజర్వేషన్ నాలుగు శాతం ఉండేది. 1976లో భారత రాజ్యాంగ (ఆర్డర్) సవరణ చట్టం నంబర్ 108/1976 ప్రకారం లంబాడ / బంజారా వర్గాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడంలో పై విధానాలు అనుసరించబడలేదు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం, పబ్లిక్ హియరింగ్, లేదా పార్లమెంట్‌లో చర్చలు / అసెంబ్లీ తీర్మానాలు జరగలేదు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(2) నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించిన చర్య. కనుక దీనివలన ఆదివాసి తెగలైనా కోయ, గోండు, తోటి, పర్ధాన్, చెంచు,కొండరెడ్డి మొదలగు తెగలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సంక్షేమ రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుంది. అందుకే లంబాడి తెగను షెడ్యూల్డ్ తెగ హోదా నుండి తొలగించాలని మూడు నవంబర్ 2025 రోజున ఐటీడీఏ కార్యాలయం ఏటూరు నాగారం ముట్టడి కార్యక్రమాన్ని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు, రైతులు, యువతి యువకులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు మేధావులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# గ్యాస్ సిలిండర్ లీకై .. వంటగదిలో మంటలు

**ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**పాలకుర్తి, నవంబర్ 02(జనంసాక్షి)** వంట గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో ఇద్దరు తీవ్ర గాయాల పాలైన ఘటన జనగాం జిల్లా. పాలకుర్తి మండల కేంద్రంలోని ఆదివారం జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల మేరకు... మండల కేంద్రానికి చెందిన చిదురాల నర్సయ్య తన ఇంటిలో సేద తీరుతున్నాడు. అతని భార్య విజయ ఇడ్లి తయారు (టిఫిన్) చేసిన తర్వాత గ్యాస్ ను అఫ్ చేసింది. వంట గది నుంచి గ్యాస్ లీకై వాసన వస్తుండడంతో రెగ్యులేటర్ను ఎంత ఆపేందుకు ప్రయత్నం చేసిన లీకేజీ ఆఫ్ కాలేదు. వంట గదిలో పక్కనే ఉన్న దేవుడి గుడిలో అయన భార్య దీపం వెలిగించి పూజ చేసింది. ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. మంటలతోనే వంట గ్యాస్ బండకు (సిలిండర్) ను బయటికి తీసుకొచ్చి కొద్ది దూరంలో విసిరేశాడు. మంటలు చెలరేగిన క్రమంలో నర్సయ్యతో పాటు ఇంటిలో ఉన్న సమీప బందువు బాలిక రిషికకు స్వల్ప గాయాల య్యాయి. స్థానికులు మంటలను ఆర్పేశారు. గాయపడిన నర్సయ్యను, బాలిక రిషికను పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు జనగాం ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్వల్పంగా గాయపడిన రిషికకు చికిత్స చేయించి ఇంటికి తీసుకురాగా, తీవ్రంగా గాయపడిన నర్సయ్య ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు.

# బిపి మండల్ విగ్రహాలను ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి

**సమాజ గౌరవానికి, ఐక్యతకు సంకేతంగా విగ్రహాల ప్రతిష్ఠ : సిద్ధి రమేష్ యాదవ్ యాదవ జేఏసీ**

**ములుగు ప్రతినిధి, నవంబర్02(జనంసాక్షి)**

దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం అనేక గొప్ప నాయకులు, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. అలాంటి వారిలో యాదవ రాజు కాటమరాజు మరియు రాజనీతిజ్ఞుడు బిపి మండల్ పేర్లు ప్రత్యేక స్థానం పొందాయి. వీరి సేవలు,త్యాగాలు, దార్శనికత యాదవ సమాజానికే కాకుండా, మొత్తం భారత దేశానికీ మార్గదర్శకాలు. ఇప్పుడు సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ప్రతి యాదవ నియోజకవర్గ కేంద్రంలో ఈ ఇద్దరు మహానుభావుల విగ్రహాలను ప్రతిష్ఠించడం అత్యంత అవసరమని యాదవ సంఘాలు భావిస్తున్నాయి.

**కాటమరాజు-ధైర్యం, స్వాభిమానానికి ప్రతీక**

కాటమరాజు భారత చరిత్రలో ఒక గర్వకారణం.ఆయన యాదవ వంశానికి చెందిన వీరరాజు సమానత్వం, న్యాయం, ప్రజాహితం ఆయన పాలనలో ప్రధానంగా నిలిచాయి.ఆయన ధైర్యసాహసాలు, సాంఘిక చైతన్యం యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కాటమరాజు కేవలం రాజు మాత్రమే కాదు ప్రజల రాజు, సమాజంలో ఉన్న వర్గ విభజనలకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజానాయకుడు, ఈ విగ్రహాల ద్వారా ఆయన వారసత్వాన్ని యువతకు పరిచయం చేయడం సమాజం బాధ్యత.

**బిపి మండల్-రాజకీయ చైతన్యానికి మూర్తిరూపం**

బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బిపి మండల్) గారు భారత రాజ్యాంగ స్ఫూర్తిని జీవించిన నాయకుడు. ఆయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక బీసీలకు సామాజిక, విద్యా, ఆర్థిక న్యాయం అందించే పునాది వేసింది. ఆయన ధైర్యం వల్లే బీసీ వర్గాలు ప్రభుత్వ సేవల్లో, విద్యలో, రాజకీయాల్లో తమ హక్కులను పొందగలిగాయి. బిపి మండల్ విగ్రహాలు ప్రతి నియోజకవర్గంలో ప్రతిష్ఠించబడితే, ఆ సమాజ చైతన్యానికి ప్రేరణగా నిలుస్తాయి.



**విగ్రహాల ప్రతిష్ఠ-సమాజ ఐక్యతకు పునాది**

విగ్రహాల ప్రతిష్ఠ అనేది కేవలం సాంప్రదాయ కార్యక్రమం కాదు. అది ఒక ఆత్మగౌరవ యజ్ఞం. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కాటమరాజు, బిపి మండల్ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా యాదవ సమాజం తన గౌరవాన్ని, చరిత్రను తిరిగి గుర్తించుకుంటుంది. ఈ విగ్రహాలు యువతకు స్ఫూర్తి స్థావరాలు అవుతాయి. ప్రతి ఒక్కరు సమాజ చరిత్ర, మహానుభావుల సేవల గురించి తెలుసుకునేలా అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాలి.

**ఐక్య కార్యాచరణ అవసరం :** యాదవ సమాజం విభిన్న ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, లక్ష్యం ఒక్కటే – సమాజ అభివృద్ధి. కాబట్టి, అన్ని యాదవ సంఘాలు, జేఏసీలు, విద్యార్థి సంఘాలు, సేవా సంస్థలు కలిసి ఒకే వేదికపై ఐక్య కార్యాచరణ చేపట్టాలి. విగ్రహాల ప్రతిష్ఠ కోసం నిధులు సమకూర్చడం, స్థలాలను గుర్తించడం, ప్రభుత్వ సహకారం తీసుకోవడం వంటి చర్యలు సమిష్టిగా సాగాలి. ఐక్యతే సమాజ బలం. విభజనలతో కాకుండా కలసికట్టుగా నడిస్తేనే సమాజ గౌరవం పెరుగుతుంది.

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తి :** ఇలాంటి విగ్రహాలు, స్మారకాలు కేవలం రాతి రూపాలుగా కాకుండా, చైతన్య చిహ్నాలుగా నిలుస్తాయి. యువతలో చరిత్ర పట్ల గౌరవం పెరుగుతుంది. కాటమరాజు ధైర్యం, బిపి మండల్ దార్శనికత–ఈ రెండింటి సమ్మేళనం యాదవ సమాజానికి దారితీసే దీప్తిమంతమైన దిశగా మారుతుంది. సమాజ గౌరవం నిలుపుకోవాలంటే చరిత్రను సజీవంగా ఉంచాలి. కాటమరాజు, బిపి మండల్ విగ్రహాల ప్రతిష్ఠతో యాదవ సమాజం తన ఐక్యతను, బలం, చరిత్రను ప్రపంచానికి తెలియజేయగలదు. ఇది కేవలం విగ్రహా ప్రతిష్ఠ కాదు ు యాదవ ఆత్మగౌరవ పునరుద్ధరణ. యాదవుల ఐక్యత, శక్తి, గౌరవం ప్రజల్లో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. యాదవ సమాజం చరిత్ర, ఆత్మగౌరవానికి అంకితమైన మహత్తర యజ్ఞం అవుతుంది.

# కార్మికులను తొలగించే కుట్రలు చేస్తున్న యాజమాన్యం

### హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు



**బెల్లంపల్లి, నవంబర్ 2, (జనంసాక్షి):** సింగరేణి గుర్తింపు సంఘం, యాజమాన్యం మీలాఖత్ అయ్యి గైర్హాజరు పేరుతో కార్మికులను తొలగించే కుట్రలు చేస్తుందని హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పతెం రాజబాబు ఆరోపించారు. ఆదివారం బెల్లంపల్లి ఏరియా గోలేటి హెచ్ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులను గైర్హాజరు పేరుతో విధుల నుంచి తొలగించే కుట్రలకు యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కలిసి కొత్త నిబంధనలను ప్రవేశపెట్టిందన్నారు. ఏడాదికి 150 మాస్టర్లు ఉంటేనే కార్మికులను విధులలో కొనసాగించాలని, లేని పక్షంలో ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయడమే కాకుండా డిప్రమోషన్స్ చేసి కార్మికులను ఉద్యోగము నుంచి తొలగించే విధంగా సర్కులర్ తీసుకొచ్చారని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న సర్కులర్ ను నిలుపుదల చేసే విధంగా మాట్లాడాల్సిన ఏఐటీయూసీ నాయకత్వము నోరు మెదపకుండా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. గతంలో సంవత్సరానికి 100 మాస్టర్లు ఉన్న వారికి కౌన్సెలింగ్ పెట్టి విధుల్లో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టేవారు, కానీ ఇప్పుడు ఏఐటీయూసీ చేతగానితనంతో 150 మాస్టర్స్ పొడిగిస్తూ కార్మికులను విధులనుండి తొలగించే కుట్ర చేస్తున్నారని అన్నారు. 100 మాస్టర్లు నింపని కార్మికులు 150 మాస్టర్లు ఏవిధంగా హాజరవుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఈసర్కులర్ ను రద్దుచేసి, పాత పద్దతిలో కార్మికులకు కౌన్సెలింగ్ పెట్టి డ్యూటీ చేస్తుకునే విధంగా అవకాశం కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఓజియర్, బ్రాచ్ సెక్రెటరీ ఎం శివారెడ్డి, ఏరియా ఆర్గనేజర్ ఎస్కే ఇనూస్, సిహెచ్ అసిస్టెంట్, పిట్ సెక్రెటరీ ఎం ఉమామహేశ్వర్ ఎస్ , డీసీ పిట్ సెక్రెటరీ కిష్టస్వామి, కార్యకర్తలు రాజశేఖర్, సంతోష్, బొట్ల కిష్టస్వామి పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**నేరడిగొండ నవంబర్ 2 (జనంసాక్షి):** ప్రతి పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ గోపి కిషన్ అన్నారు. ఆదివారం రోజున మం డలంలోని తేజాపూర్ గ్రామంలోని గల గేదెలు,గోజాతి పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేయడంతో పాటు పశువులకు ఆధార్ చెవి పోగు లను కూడా వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ గోపి కిషన్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ జీవన్ రాథోడ్ పశు వైద్య సిబ్బంది వెంకన్న సురేష్ శివ జంగు లతో పాటు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైవే పక్కన మృతి చెందిన ఆవును పూడ్చివేత

### జనంసాక్షి కథనానికి స్పందన




**నేరడిగొండ నవంబర్ 2 (జనంసాక్షి):** మండల సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన రెండు రోజుల క్రితం మృతి చెందిన ఆవును కెవిన్ ఆర్ సిబ్బంది జేసిబి సహాయంతో తొలగించారు. శనివారం రోజున "హైవే పక్కన మృతి చెందిన ఆవు-సిబ్బంది నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం" శీర్షికతో శనివారం జనంసాక్షి లో ప్రచురితమైనది.జనంసాక్షి కథనానికి వెంటనే స్పందించిన అధికారులు ఆదివారం రోజున మండల పరిధిలోని హైవే రోడ్డుకు సమీపంలో రెండు రోజులుగా పడి ఉన్న ఆవు మృతదేహాన్ని కెవిన్ ఆర్ హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని జేసిబి సహాయంతో అక్కడి నుండి ఆవును తొలగించి పూడ్చివేశారు.దీంతో పరిసర ప్రాంతాల్లో వ్యాపిస్తున్న దుర్వాసన సమస్యకు ముగింపు లభించింది. దీనితో వాహనదా రులు పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ ప్రజల జీవన ప్రమాణాలపై అల్ ఇండియా అధికారుల అధ్యయనం



**నేరడిగొండ నవంబర్2(జనంసాక్షి):** మండలంలోని కుమారి గ్రామంలో రెండవ రోజు ఆదివారం గ్రామ స్థాయి ప్రజల స్థితి గతులపై అల్ ఇండియా అధికారుల ట్రైనీ టీం ప్రజల జీవన ప్రమాణాలు,ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు ఏలా చెరుతున్నాయి,దీని వల్ల వారి జీనవ స్థితిగతులు ఎంత వరకు బాగు పడుతున్నాయని ,గ్రామంలోప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పంచాయతి కార్యాలయలకు సందర్శించి నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ ఐపీఎస్ ఐఎఫ్ఎస్ ఐఎస్ ఎస్ ఐఆర్ఎస్ అధికారులతో పాటు స్థానిక మండల ఎంపీడీఓ శేఖర్ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాపురం చెరువు మత్తడికి మరమ్మత్తు

### ఏఎమ్మార్ ఆధ్వర్యంలో

**మల్హర్,నవంబర్02(జనంసాక్షి):** మండలంలోని కాపురం చెరువు మత్తడికి ఇరువైపులా తుమ్మ చెట్లు తొలగించాలి అని రైతుల అభ్యర్థన మేరకు ఆదివారం రోజున మరమ్మత్తు పనులు చేపట్టారు. గత కొద్ది రోజుల క్రితం చెరువు ఆయకట్టు రైతులు ఇందారపు సమ్మయ్య, రాపాక రాజు, ఇందరపు సారయ్య,ఇందరపు గట్టయ్యలు ఏఎమ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించి రైతుల అభ్యర్థన మేరకు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మారమ్మత్తు పనులు చేపట్టారు. ఏఎమ్మార్ కంపెనీ చెరువు కట్టలు మరమ్మత్తు చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి


### బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు



**బెల్లంపల్లి, నవంబర్ 2, (జనంసాక్షి):** ఈనెల 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు కోరారు. రాజీ మార్గమే రాజమార్గం అన్నారు. కొట్లాడితే ఎవరో ఒకరే గెలుస్తారని, కాని రాజీ పడితే ఇరువర్గాలు గెలుస్తాయని అన్నారు. ప్రత్యేక లోక్ అదాలత్ లో కక్షిదారులు, ఇరువర్గాలు రాజీ పడి గొడవ పడిన కేసులు, ల్యాండ్ ట్రెస్పాస్ కేసు లు, చిన్న చిన్న పెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, ఇతర అన్ని పరిష్కారం చేసుకునే కేసులు ఈప్రత్యేక లోక్ అదాలత్ లో హాజరై కేసు లు కొట్టేయించుకోవాలని సూచించారు.

## షాపులు కోల్పోయిన వ్యాపారులకు పునరావాసం

### బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్



**బెల్లంపల్లి, నవంబర్ 2, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో షాపు లు కోల్పోయిన వ్యాపారులకు పునరావాసం కల్పిస్తామని బెల్లంపల్లి మున్సిపల్ కమి షనర్ తన్నీరు రమేష్ అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసు పత్రి నుంచి కాంటా చౌరస్తా వరకు 100 ఫీట్ల విస్తరణలో రోడ్డుకు రెండు వైపులా దుకాణాలు, షెడ్లు కోల్పోయిన చిరు వ్యాపారులకు పునరావాసం కల్పిస్తామని, పట్టణంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ సమస్య కారణ ంగా ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణలో షాపులు, కోళ్ల అమ్మకం వ్యాపారులు, పండ్లు తోపుడు బండ్ల అమ్మకం దారులు, పాన్ టేలాల వ్యాపారులను గుర్తించి పాత సివిస్సి వద్దగల రెండు ఎకరాల స్థలంలో పునరావసం కల్పిస్తామన్నారు. అక్కడే షాపులు నడుపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేపడతా మన్నారు. వ్యాపారులు ఎవరు కూడా ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** రోడ్డు భద్రత,ట్రాఫిక్ రూల్స్ పై శ్రీరాంపూర్ పోలీసులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. స్కూల్ ఆటో డ్రైవర్స్,టాటా ఏస్,బస్,లారీ డ్రైవర్లు తమ వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ పాటించాలని,అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.




## ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శిగా

### బరుపటి మారుతి నియామకం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టి యుసి సెంట్రల్ కార్యదర్శిగా బరుపటి మారుతిని నియమిస్తూ మినిమం వేజెస్ చైర్మెన్, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనకప్రసాద్ నియామక పత్రాన్ని మారు తికి అందజేశారు. ఈ సందర్భంగా బరుపటి మా రుతి మాట్లాడుతూ యూనియన్ సెంట్రల్ కార్య దర్శి బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తు కార్మికుల సమస్యలని పరిష్కరిం చేం దుకు,యూనియన్ బలోపేతా నికి కృషి చేస్తానని,రాబోయే రోజులలో యూ నియన్ గెలుపులో ముఖ్య భూమిక పోషిస్తానని తెలిపారు. సెంట్రల్ కార్యద ర్శిగా నియమించినయూ నియన్ సెక్రెటరీ జనరల్ జనకప్రసాద్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావులకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు.

## ప్రతి ఒక్కరికి న్యాయం అందించడమే లక్ష్యం

### న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ



**బోథ్, నవంబర్ 02 (జనంసాక్షి):** రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యం అని హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవనాన్ని జిల్లా న్యాయ మూర్తి ప్రభాకర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త కోర్టు భావనల నిర్మాణం అనేది సిబ్బంది,న్యాయవాదులకు, కక్షిదారులకు,ఎంతో ఉపయోగకరమన్నారు. పౌరుల ప్రాథమిక హక్కు పరిరక్షణే న్యాయవ్యవస్థ ధ్యేయం కావాలన్నారు. భావన నిర్మాణ గుత్తేదారుతో మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బోథ్ కోర్టు న్యాయమూర్తి మౌనిక,బార్ అధ్యక్షుడు వామన్ రావు ,సెక్రెటరీ శంకర్, ఏఎస్పీ సురేందర్, డిఎస్పి జీవన్ రెడ్డి,ఆర్డీఓ స్రవంతి, తహసీల్దార్ సుభాష్ చందర్, సిఐ గురు స్వామి,న్యాయవాదులు హరీష్, రూపేందర్,విజయ్ కుమార్,,వివేక్ సింగ్,సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫ్లాడ్ రిలీఫ్ కిడ్స్ బ్లాంకెట్స్ అందజేత




**ములుగు,నవంబర్02(జనం సాక్షి):**%లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్,ఉమెన్ ఓరియంటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్లడ్ రిలీఫ్ సర్వీస్ ఆక్టివిటీ ద్వారా గత కొన్ని రోజులుగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన నిరుపేద కుటుంబాలకు 13 రకాల వస్తువులతో కూడిన ఒక కిట్ దాదాపు 1500 విలువ చేసే కిట్ బ్యాగులను ఒక బ్లాంకెట్ ను సుమారు 200 కుటుంబాలకు అందజేయబడినది.ములుగు వెంకటాపురం గ్రామాల ప్రజలకు సర్వీస్ ఆక్టివిటీ కింద ఈ యొక్క కిట్ బ్యాగ్ బ్లాంకెట్ ను లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ డిస్ట్రిక్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా పంపిణీ చేయబడినది.ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ అవసరార్థులను ఆదుకో వడంలో ముందుంటుందని ఈ ప్రాంతాలలో ములుగు లయన్స్ క్లబ్ యొక్క సేవలు మరువలేనివని అవసరార్థులను ఆదుకుంటలో ముందుంటున్నారని అన్నారు.లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టు కింద జనరిక్ మెడికల్ షాపు ఎంతో మంది పేద ప్రజలకు సర్వీస్ అందిస్తుందని అన్నారు. పిడిజి పొట్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూఎక్కడో చికాగో పట్టణంలో ప్రారంభమైన లయన్స్ సేవా సంస్థలు ఈరోజు మారుమూల ప్రాంతాలలో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పిడిజి హరి కిషన్ రెడ్డి,డిసిఎస్ఆర్ ప్రకాశం, డిసిటి సిహెచ్ రఘునాథరెడ్డి,డిస్ట్రిక్ చీఫ్ సెక్రటరీ సర్వీస్ మార్గం ప్రభాకర్,డిసిసి జి సురేష్ కుమార్ జివిస్టి రేపూరి రమణారెడ్డి,ఆర్సి రాజేందర్,తిరుపతి ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ మంచు రమేష్, ట్రెజరర్ ఆడెపు రాజు లిటిల్ ఫ్లవర్ స్కూల్ యజమాన్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించాలని

## నిరసన తెలిపిన రైతులు



**పర్వతగిరి నవంబర్ 02 : (జనం సాక్షి)**మండల కేంద్రంలో రైతులు కష్టపడి పండించిన పంట ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని కారణంగా తుఫానుకు తమ పంటలు ఆగమయాయని రైతులు నిరసన వ్యక్తపరిచారు వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో రైతులు పండించిన వరి ధాన్యం కేంద్రాల్లో పోసి నానా ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వం ఇంకా ఎప్పుడు కొనుగోలు ప్రారంభిస్తుందని రైతులు తమ ఆవేదన వ్యక్తపరిచారు. అన్నారం,పెద్దతండ,ధూప తండా,బంగ్య తండా గ్రామాలకు చెందిన రైతులు తమ వరి ధాన్యాన్ని రాశులుగా పోసి వర్షాలకు తమ ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం టార్పాలిన్ లను కప్పి దినదిన గండంగా బ్రతుకుతున్నట్టు తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామసాని కృష్ణ,ధర్మసూత్ దుల్య,భూక్య జామా, జన్నయ్య తదితర రైతులు నిరసన తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి దేశ సైనికులకు క్షమాపణ చెప్పాలి



**ఆత్మకూరు, అక్టోబర్ 2 (జనం సాక్షి):**పాకిస్థాన్ దేశాన్ని పొగుడుతూ ఆపరేషన్ సిందూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు,దేశ సైనికులకు క్షమాపణలు చెప్పాలి .బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అని మాట్లాడి మన భారత సైన్యాన్ని అవమానించి పాకిస్తాన్ని పొగుడుతూ మన భారత ఆర్మీ ని అవమానించినందుకు నిరసనగా ఈ ఆదివారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో జాతీయ రహదారిపై బైఠాయించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మీరు కనీసం ఒక్క రోజైనా బార్డర్లో ఉండి చూడండి వారు మన కోసం కుటుంబాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశసేవలో నిమగ్నమై దేశాన్ని కాపాడుతుంటే ఈరోజు మీరు ఇంత స్వేచ్ఛగా పాకిస్తాన్ని పొగుడుతూ మాట్లాడుతున్నారంటే అది కూడా భారత్ రక్షణ దళ బిక్షే, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం పాకిస్తాన్ ను పొగుడుతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడకండి. భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే కన్నతల్లిని అవమానించినట్టే ఎలక్షన్లో గెలుపు ఓటములు సహజం అంతమాత్రాన భారతదేశాన్ని భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు తక్షణమే దేశ ప్రజలకు దేశ రక్షణ దళాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, కిసాన్ మోర్చా నియోజకవర్గం కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు బయ్యరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, ఊగ సాయి కృష్ణ,మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు నకినబోయిన రమేష్, కుక్కల కుమారస్వామి, బయ్య శ్రీనివాస్, బండి శ్రావణ్ కుమార్, చెంచు రవి, బత్తిని రాజశేఖర్, వేముల సాయిరెడ్డి, భయ్యా కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాలిచ్చే గేదె మృతి



**పర్వతగిరి నవంబర్ 2 :(జనం సాక్షి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ ం కత్తుల వెంకటేశ్వర్లు తండ్రి కట్టయ్య కు సంబంధించిన పాలిచ్చే గేదెను రోజులాగే మేత కోసం వ్యవసాయ భూమి దగ్గరకు తీసుకెళ్లారు. మొంత తుఫాన్ కారణంగా ఈదురు గాలు లకు తెగిపడిన కరెంటు తీగలను నేటికి విద్యుత్ అధికా రులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దింతో మేతకు వెళ్లిన గేదె కిందపడిపోయిన కరెంటు తీగలకు తాకి మృతి చెందిందని బాధితుడు కత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. మృతి చెందిన గేదె దాదాపు లక్ష 20 వేల విలువగలదని ఉదయం 5 లిటర్లు సాయంత్రం 5 లీటర్ల పాలిచ్చే ఏది మృతి చెంద దంతో ఉపాధి కూలిపోయామని అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు

# గవిచర్లలో బాలికల బాలికల మోడల్ పాఠశాల

## తనిఖీ చేసిన కలెక్టర్



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 2 (జనం సాక్షి):**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని గవిచర్లలో గల తెలంగాణ బాలికల మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం బాలికల మోడల్ స్కూల్లో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను స్టోర్ రూమ్ లోని బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల్లో గల ముళ్ల పొదలను తొలగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు .ఏమైనా సమస్యలు ఉంటే ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలని కలెక్టర్ విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో కావలసిన సదుపాయాల గురించి విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకోరగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట డిబిసిడిఓ పుష్పలత, తహసీల్దార్ రాజ్ కుమార్, వార్డెన్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా అయ్యప్ప సేవా సమితి

**కొత్తగుడ నవంబర్ 2 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కిస్టాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన తోటి అయ్యప్పస్వామి సేవా సమితి సభ్యుడు బుర్క ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో 10 వేలు ఆర్థిక సహాయం అందించి తమ సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం శ్రీ గోవర్ధన్ గురుస్వామి, అయ్యప్ప స్వాముల ఆలోచనల మేరకు ప్రశాంత్ కుటుంబానికి వారి ఇంటికి అవసరమైన గోడలను నిర్మించేందుకు అయ్యప్ప సేవ సమితి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు వాసం వీరస్వామి, రాజన్న, వట్టం సుదర్శన్, వేయికండ్ల జితేందర్, మల్లెల వీరస్వామి,వాసం నరేష్, అజ్మీరా రమేష్ నాయక్ తో పాటు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 5న,బహిరంగ సభ నిర్వహిస్తాం

## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండలం నాయకుడు కొటేం అచ్చన్న




**గూడూరు,నవంబర్02(జనంసాక్షి):**నవంబర్ 3న,నిర్వహించే కామ్రేడ్ రాసూరి యాకన్న,పెనక వెంకన్న(విక్రమ్) చిన్నంకోటిల స్మారక బహిరంగ సభను అనివార్య కారణాలవల్ల నవంబర్ 5న, నిర్వహిస్తామని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ గూడూరు మండల నాయకులు కొటేం అచ్చన్న తెలిపారు.ఆదివారం గూడూరు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూగూడూరు మండలంలోని ప్రజలు ,ప్రజాస్వామిక వాదులు,ఉద్యమ శ్రేయోభిలాషులు,నవంబర్ 5న,జరిగే కామ్రేడ్ రాసూరి యాకన్న,పెనక వెంకన్న (విక్రం),చిన్నం కోటిల స్మారక బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొటేం వజ్జయ్య,అడ్డురీ వెంకన్న, పగిడిపాల రామనాదం, నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు

## డీఏవో అంబికాసోనీ

**పాలకుర్తి, నవంబర్ 02(జనంసాక్షి)** తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయాధికారి కట్టా అంబికాసోనీ అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరు, లక్ష్మీనారాయణపురం గ్రామాల్లో వర్షాల వల్ల నష్టపోయిన వరిపంటలను పాలకుర్తి ఏడీఏ పరుశరాంతో కలిసి డీఏవో అంబికాసోనీ సందర్శించి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను జిల్లా వ్యాప్తంగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటల దెబ్బతిన్నాయని తెలిపారు. మండలంలోని 3764 ఎకరాల వరి పంట, 2280 ఎకరాల్లో పత్తి పంట, 133 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. వ్యవసాయాధికారులతో సర్వే చేయించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందిస్తామని అన్నారు. ఆమె వెంట ఏఈవోలు ఉన్నారు.

# వీరనారి చిట్యాల ఐలమ్మ యువతకు స్ఫూర్తి ప్రతిమ





## – ఘనంగా వీరనారి ఐలమ్మ విగ్రహావిష్కరణ

**శాయంపేట, నవంబర్ 2 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో ఆదివారం రోజు ఘనంగా వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సాంస్కృతిక మండలి వ్యవస్థాపకురాలు విమలక్క హాజరై ,కొప్పుల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం డప్పు చప్పుళ్లతో ,మహిళల కోలాటాలతో ఊరేగింపుగా వెళ్లి వీరనారి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ చేశారు. కొప్పుల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో విమలక్క మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ ప్రసంగాన్ని ప్రారంభించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు సంఘీభావని తెలియజేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమ చరిత్రలో అమరనామంగా నిలిచిన మహిళ నాయకురాలు, మహిళా శక్తిని చాటిన జన జాగృతి దీరవనిత, ఉత్పత్తి కులాలకు ఊపిరి ఊదిన పీడిత ప్రజల విముక్తికై పిలికిడి ఎత్తిన నిప్పు కనిక వీరనారి ఐలమ్మని కొనియాడారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని యువత ఉనికిపుచ్చుకోవాలని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరు స్వరమెత్తాలని అన్నారు. విశ్వవిద్యాలయం కు చిట్యాల ఐలమ్మ పేరు పెట్టడానికి స్వాగతించారు. ఉత్పత్తి కులాలు లేకపోతే సమాజం లేదు అని అన్నారు. అనంతరం గ్రామస్తులు, కులస్తులు అందరూ కలిసి స్థల దాత వంగాల నారాయణరెడ్డిని, విగ్రహ దాత వైనాల రాజుని ముఖ్యఅతిథి విమలక్క ను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం యాదగిరి, కొల్లూరి మల్లేశం, ఎం రవికుమార్, బాసని సీతారాములు, అలువాల రాజేందర్, పాల్గొన్నారు.

# వివరాల నమోదును పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 2 (జనంసాక్షి) :** హనుమకొండ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో హనుమకొండ లోని పలు కాలనీల్లో వరద ముంపుతో ఇండ్లు, సామగ్రి, ఇతరత్రా నష్టం కలుగగా శనివారం సర్వే బృందాలు సేకరించిన వివరాలను కలెక్టరేట్ కార్యాలయంలో కంప్యూటరీకరణ చేస్తుండగా ఆదివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. డేటా ఎంట్రీ సిబ్బంది ముంపు కాలనీల్లో నష్టపోయిన వారి వివరాలను నమోదు చేస్తుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన అన్ని వివరాలను డేటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. సర్వే వివరాలను సోమవారం నాటికి ఆన్లైన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావ్ సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

# నరసింహుడి క్షేత్రంలో 'కార్తీక వాయినం'

## మహిళలకు వాయినం ఇస్తున్న ఆలయ ఈవో మహేష్...



**మంగపేట నవంబర్ 02 (జనంసాక్షి):** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు కార్తీకమాసం సందర్భంగా ఆదివారం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మహిళా భక్తులకు కార్తీక వాయినం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారీ మహేష్ తెలిపారు. మహిళా భక్తులకు కార్తీక వాయినంలో జాకెట్ ముక్కలు, తమలపాకు, పోకలు, ఖర్జూరాలు, గాజులు, ప్రమిదలను అందజేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, అర్చకులు కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ, ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, పాల్గొన్నారు.

# ఆపదలో అండగా కాంగ్రెస్ పార్టీ చేయూత



**ఏటూరునాగారం, నవంబర్ 02 (జనంసాక్షి):** మంత్రి దనసరి అనసూయ డాక్టర్ సీతక్క, ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్, గుడ్ల దేవేందర్ సూచనల మేరకు ఆదివారం కాంగ్రెసు మండల పార్టీ అధ్యక్షుడు చిటమటరఘు ఆధ్వర్యంలో ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం మానవతా విలువలను ప్రతిబింబిస్తూ మరణించిన కుటుంబానికి ఆదివారం పెద్ద కర్మ కార్యక్రమం కావడంతో 50 కేజిల బియ్యం అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తమ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. సహాయం ద్వారా "ఎవరికి ఏ ఆపద ఉన్నా మీము ఉన్నాము" అనే కాంగ్రెస్ పార్టీ సేవా తపన చూసి గ్రామస్తులు ప్రజలు అభినందిస్తునారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా నాయకులు ఎండి ఖలీల్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, మండల నాయకులు గంపల శివకుమార్, మాజీ వార్డు సభ్యులు పడిదల హనుమంత్, మల్లయ్య,రాములు, రాజు, ఎర్రయ్య, సాంబయ్య, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం లో బిజెపి నాయకుల విఫలయత్నం

**చిట్యాల, నవంబర్ 2(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ఉపక్రమించారు. ఈ క్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన బందోబస్తు కార్యక్రమంలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా అడ్డుకున్నారు. అనంతరం బిజెపి నాయకులను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారత సైన్యం, జాతీయ భద్రత, దేశ గౌరవం పై అవమానకర వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. దేశ సైన్యం కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాకుండా 140 కోట్ల భారతీయుల గర్వకారణమని అలాంటి సైన్యంపై రాజకీయ వ్యాఖ్యలు చేయడం దేశద్రోహానికి సమానమని ఎద్దేవా చేశారు .ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మైదం శ్రీకాంత్, గజనాల రవీందర్ ,గుండ సురేష్, మండల మొగిలి, సదానందం, రాయిని శ్రీనివాస్, చిన్నవేణి సంపత్ వివేక్,, పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకుని వృద్ధుని ఆత్మహత్య

**శాయంపేట, నవంబర్ 2 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన ఆలేటి బుచ్చివీరు అక్టోబర్ 27 న కనిపించుటలేదని అతని కుటుంబ సభ్యులు శాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, శాయంపేట ఎస్సై పరమేశ్వర్ మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ వ్యక్తిని వెతికే క్రమంలో నవంబర్ 2న కొత్తగాట్టు సింగారం గ్రామ శివారులో ఒక చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు గుర్తించి, అతని శవానికి శవ పంచనామా నిర్వహించి, తదుపరి కార్యక్రమాల నిమిత్తం అతని కుటుంబానికి అప్పగించడం జరిగిందని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు.

# మానుకోట గంగపుత్ర ఫిషర్మాన్ సంఘం ఎన్నిక







**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 02 (జనంసాక్షి):** మానుకోట పట్టణ కేంద్రంలో గంగపుత్ర సంఘ భవనం నందు మానుకోట గంగపుత్ర ఫిషర్ మాన్ సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షుడిగా దేశబోయిన రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పొక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా దేశబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, సంఘ సమస్యలు పరిష్కరిస్తారని, ఏకగ్రీవంగా గెలిపించిన సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల అధికారిగా గుడిబోయిన వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

# వరంగల్ కలెక్టరేట్‌లో జరిగే నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 2 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం 3 నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లావ్యాప్తంగా జరిగిన నష్టాల వివరాల సేకరణలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు, జిల్లా ప్ర జలు ఈ విషయాన్ని గమనించాలని, కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు.

# పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ కడియం డా. కావ్య

**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 2 (జనంసాక్షి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో ఐదవ వార్షికోత్సవోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పెద్దమ్మతల్లి సమేత పెద్దిరాజు స్వామి వార్ల కళ్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థాన కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎంపీ డా.కడియం కావ్య పెద్దమ్మతల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో, ఆరోగ్యంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాఅని అన్నారు. గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేసిన దేవాలయ అభివృద్ధికి, సదుపాయాలపై అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కమ్యూనిటికీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు.

